

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

బుధవారం,5 నవంబర్ 2025

8 పేజీలు


### యూరియా కొరత లేకుండా

## అన్ని చర్యలు చేపట్టాం




**-కలెక్టర్ కీర్తి చేకూరి**

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** రానున్న రబీ సీజన్‌లోయూరియా కొరత లేకుండా సమర్థవంతమైన చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ కీర్తిచేకూరి తెలిపారు. మంగళవారం సాయంత్రం బొమ్మూరు కలెక్టరేట్ నుండిక్షేత్రస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిపలుఅంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, రైతులకు ఎరువుల కొరత తలెత్తకుండా ముందస్తుగా సరిపడా యూరియా నిల్వలు కల్పించామని చెప్పారు. గతమూడు సంవత్సరాల రబీ సీజన్లలో వినియోగించిన ఎరువుల సగటును పరిగణనలోకి తీసుకుని ఈ సీజన్‌కు తగినంత యూరియా అందుబాటులో ఉంచామని వివరించారు. ప్రస్తుతం జిల్లాలో 6,958 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలో ఉందన్నారు. ఈ రబీ సీజన్ లో 1,10,353 మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం కాగా ప్రస్తుతానికి 22,202 మెట్రిక్ టన్నుల ఎరువులు నిల్వ లో ఉన్నాయన్నారు. ప్రతి నెలా ఎరువుల వినియోగం, అవసరాలకు అనుగుణంగా అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో వరిలో ఇ పంట నమోదు100శాతం పూర్తయిందని,ఇతర పంటలను కలుపుకుని మొత్తం 78శాతం ఇపంట

- తరువాయి 2లో..

### ప్రజల కష్టాలు తెలిసిన

## నాయకుడు చంద్రబాబు

**- మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ**

**- 33 మంది లబ్ధిదారులకి చెక్కులు అందించిన నాయకులు**

**కాకినాడ రూరల్,మేజర్‌న్యూస్ :** చంద్రబాబు నాయుడు ఎల్లప్పుడూ అభివృద్ధి, సంక్షేమం అనే రెండు చక్రాలపై రాష్ట్రాన్ని నడిపించే నాయకుడని.. ప్రజల సమస్యలను వినిపించుకుని, పరిష్కారం చూపే దిశగా ఆయన చేపట్టిన కార్యక్రమాలు అనేక కుటుంబాలకు ఉపశమనంగా నిలుస్తున్నాయని మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి అన్నారు. ప్రమాదవశాత్తు గాయపడి ప్రస్తుతం బెడ్ రెస్ట్‌లో ఉన్నమాజీ ఎమ్మెల్యే పిల్లిఅనంతలక్ష్మి.. లబ్ధిదారులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు చెక్కులను వారి గ్రామాల్లోనే వారిఇండ్లకు వెళ్ళి అందజేయాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. ప్రజల కష్టాలు, అవసరాలు గుర్తించి సకాలంలో సహాయం అందించే నాయకత్వంఅంటేనే చంద్రబాబు అని మరోసారి రుజువైంది.ఆయన ఆలోచనలతో స్ఫూర్తి పొంది ప్రజాసేవలో అచంచలంగా ఉన్న మాజీ ఎమ్మెల్యే పిల్లిఅనంతలక్ష్మి ఆధ్వర్యంలో కాకినాడ రూరల్ నియోజక వర్గ పరిధిలో 33 మందికి సుమారు రూ.20 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను నాయకుల చేతులమీదుగా అందించారు.



ఈ సందర్భంగా స్థానిక తెదేపా నాయకులు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో ప్రజల సమస్యలకుసత్వరపరిష్కారం లభిస్తుందన్నారు. ఆ మార్గంలోనే మాజీ ఎమ్మెల్యే అనంత లక్ష్మి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారని..ఆమె ప్రమాదవశాత్తు గాయపడి ప్రస్తుతం బెడ్ రెస్ట్‌లో ఉన్నప్పటికీ ప్రజా క్షేమం కోరుతూ

- తరువాయి 2లో..

### సమస్యల పరిష్కారమే కూటమి

## ప్రభుత్వ ధ్యేయం

**-రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ శిరీష దేవి**



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రాధాన్యత క్రమాన్ని బట్టి ముందుకు సాగుతామని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీష దేవి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యలపై దర్బార్ పార్టీ పరిశీలకులు కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడుతూ ప్రతీ సమస్య పరిష్కారం చేసే దిశగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. అలాగే వివిధ గ్రామాల నుండి విచ్చేసిన అనేకమంది పలు సమస్యలపై విన్నవించగా వెంటనే సంభంధిత అధికారులతో సెల్‌ఫోన్‌లో

- తరువాయి 2లో..



## రూ.11 కోట్లతో జంక్షన్లు,బీటీ రోడ్ల అభివృద్ధి

**- ఈ నెలాఖరున టెండర్లు**

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** నగరంలోని కీలక జంక్షన్లు, బీటీ రోడ్ల అభివృద్ధికి రూ.11 కోట్ల రూపాయలతో టెండర్లు ఈనెలాఖరులోపు పిలవనున్నట్లు రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) తెలిపారు. మంగళవారం కంబాల చెరువు వద్ద ఇన్‌కమ్ ట్యాక్స్ ఆఫీస్ సమీపంలో రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రారంభించిన 'పాట్‌హోల్ ఫ్రీసిటీ' కార్యక్రమంలో ఎమ్మెల్యే వాసు, నగరపాలక కమిషనర్ రాహుల్ మీనా, కూటమి నాయకులు మజ్జి రాంబాబు, కాశీ నవీన్ కుమార్, అత్తి సత్యనారాయణ, వై.శ్రీను పాల్గొన్నారు.

- తరువాయి 2లో..

## సఖి సురక్షా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**-ఎమ్మెల్యే చిన రాజప్ప**

**సామర్లకోట,మేజర్‌న్యూస్ :** సఖి సురక్షా శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప,అన్నారు.మంగళవారం సామర్లకోట రైతు సంఘ భవనంలో మున్సిపల్ కమిషనర్ శ్రీవిద్య అధ్వర్యంలో ఏర్పాటు చేసిన

- తరువాయి 2లో..



## నైపుణ్యాలను వెలికితీయడమే లక్ష్యం

- శిక్షణతోపాటు ఉద్యోగ కల్పనకు 'సదర్లాండ్' ముందడుగు
- జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఇండియా క్యాంపస్ హెడ్



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టర్ సగిలి షాన్మోహన్‌ని సదర్లాండ్ గ్లోబల్ సర్వీసెస్ కంపెనీ ఇండియా క్యాంపస్ హెడ్ అయిన మెర్లిన్ మంగళవారం కలెక్టర్‌ని కలిసి సదర్లాండ్ గ్లోబల్ సర్వీసెస్ కంపెనీ ద్వారా కాకినాడలో ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి డిగ్రీ ఫైనలియర్ చదువుతున్న విద్యార్థులకు ఇచ్చే శిక్షణా కార్యక్రమాలు గురించి వివరించడం జరిగింది. సదర్లాండ్ గ్లోబల్ కంపెనీ ద్వారా విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాలను, ఇన్నోవేటివ్ ఐడియాలజి ద్వారా వివిధ ప్రాజెక్టను తయారు చేయడానికి ట్రైనింగ్ ప్రోగ్రామ్ ద్వారా 60 రోజులపాటు శిక్షణ ఇచ్చి శిక్షణ అనంతరం సర్టిఫికెట్‌తోపాటు వీరికి సదర్లాండ్ కంపెనీలోనే సంవత్సరానికి సుమారు 2.5 లక్షల నుండి రూ.3.5లక్షల

- తరువాయి 2లో..

# యూరియా కొరత లేకుండా అన్ని చర్యలు చేపట్టాం

మొదటిపేజీ తరువాయి

నమోదు పూర్తయ్యిందని తెలిపారు. త్వరితగతినే పంటల నమోదును 100 శాతం పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తుఫాన్ ప్రభావం కారణంగా నష్టపోయిన పంటలకు సంబంధించి ఎన్యూమరేషన్ ను మంగళవారం లోపు పూర్తి చేయాలన్నారు. జిల్లాలో అందరికీ ఇళ్లు కు సంబంధించి వీఆర్వో, తహసిల్దార్ లాగిన్‌లో దరఖాస్తులు పెండింగ్‌లో లేకుండా చర్యలు చేపట్టాలి అని అన్నారు. భూముల మ్యుటేషన్ కు సంబంధించిన దరఖాస్తులను ఎస్ ఎల్ ఏ పిరియడ్ లోపు డిస్పోస్ చెయ్యాలన్నారు. ఆర్డీవోలు ప్రతి శనివారం వారి కార్యాలయాలలో ఆర్ఓఆర్ కేసులకు సంబంధించి కోర్టులు నిర్వహించి సమస్యలు పరిష్కరించాలన్నారు.

గ్రీవెన్స్ కార్యక్రమం ద్వారా అందుతున్న ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యలను త్వరితగతిన నాణ్యత తో పరిష్కరించాలని సూచించారు. గ్రీవెన్సును క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. గ్రీవెన్సును క్లోజ్ చేసేటప్పుడు ఎండోర్స్మెంట్ ఖచ్చితంగా ఇవ్వాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న దేవాలయాలు, మసీదులు, చర్చిలు మరియు ఇతర ప్రధాన ఆధ్యాత్మిక ప్రదేశాల జాబితా సిద్ధం చేసుకుని ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత చర్యలు తీసుకోవాలన్నారు. క్రౌడ్ మేనేజ్‌మెంట్‌కు సంబంధించిన అన్ని జాగ్రత్త చర్యలను ముందస్తుగా చేపట్టాలని, ముఖ్యంగా ఆధ్యాత్మిక మరియు సామాజిక ప్రదేశాల్లో భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా ఉండేలా చూడాలని సూచించారు. ఆ ప్రదేశాల నిర్వహణ కమిటీలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి తగిన సూచనలు ఇవ్వాలని, ప్రతి ఆధ్యాత్మిక ప్రాంతం లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి, వాటి లింక్‌ను పోలీస్,రెవెన్యూ అధికారులు పర్యవేక్షించాలన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ పథకం కింద నూతన గృహాలు మంజూరు చేసేందుకు అర్హులైన లబ్ధిదారులను ఎంపీడీవో లు సర్వే చేసి గుర్తించాలన్నారు.

సర్వే , పంచాయతీ రాజ్ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ముందస్తు ప్రణాళిక లతో స్వమిత్వ సర్వే లో పురోగతి సాధించాలన్నారు. ప్రతి వారం స్వామిత్వ సర్వే పై సమీక్ష చేస్తామన్నారు. ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు తమ పరిధిలో ఉన్న అన్ని సంక్షేమ వసతి గృహాలను సందర్శించి, మౌలిక సదుపాయాలు, పారిశుద్ధ్యం, విద్యార్థుల వ్యక్తిగత శుభ్రత, భోజనం నాణ్యత, వార్డెన్ల అందుబాటుతో పాటు విద్యార్థుల సంక్షేమంపై సమగ్రంగా పరిశీలించి, నివేదికను సమర్పించాలి అని సూచించారు. రోడ్లు భవనాల అధికారులు సంక్షేమ వసతి గృహాలు,గురుకుల పాఠశాలలను సందర్శించి భవనాల ఫిటనెస్‌లపై నివేదిక ఇవ్వాలన్నారు. ప్రతి నెలా ఒకరోజు సంక్షేమ వసతి గృహాల పరిసరాలలో చక్కని పారిశుధ్యం నిర్వహించేలా డ్రైవ్‌లు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వై మేఘ స్వరూప్, డిఆర్‌వో టి సీతారామ మూర్తి, ఎస్డిసి ఎస్ భాస్కర్ రెడ్డి, డిపిఓ ఎస్. మాధవరావు, డీపీఓ శాంతమణి, డిడిఓ వీణాదేవి, ఏడి సర్వే బి. లక్ష్మీనారాయణ, సీపీఓ అప్పాలకొండ తదితరులు పాల్గొన్నారు.

## సఖి సురక్షా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

మొదటిపేజీ తరువాయి

సఖి సురక్షా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రాజప్ప ప్రారంభించారు. ఈ శిబిరంలో 400 మందికి 16 రకాల టెస్టులను నిర్వహించారు. 5 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ వర్తిస్తుందని దీనిని సద్వినియోగం చేసుకోవలని డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ,కూటమి నాయకులు రాజ సూరిబాబు రాజు, బడుగు శ్రీకాంత్, కంటే జగదీష్ మోహన్, అడబాల కుమారస్వామి, సరోజ వాసు,బలుసు వాసు, అందుగుల జార్జి చక్రవర్తి,కురుకూరి సోమేశ్వరరావు,పిల్లాడి సత్యవతి,తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్యాలను వెలికితీయడమే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

వరకు జీతంతో ఉద్యోగం కల్పిస్తామన్నారు. కాకినాడలో మూడు ట్రైనింగ్ సెంటర్లతో పాటు ఇంక్యుబేషన్ ట్రైనింగ్ సెంటర్ను కూడా ఏర్పాటుచేసి కాకినాడను ట్రైనింగ్ హబ్ చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

ఈ శిక్షణా కార్యక్రమానికి కలెక్టర్గారు సానుకూలంగా స్పందించి శిక్షణకు కావాల్సినవి ఏర్పాటు చేస్తామన్నారు. ఇలాంటి కార్యక్రమాన్ని చేస్తున్నందుకు వికాస ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. లచ్చారావుని అభినందించారు. ఈ కార్యక్రమంలో వికాస మేనేజర్ పి. శ్రీకాంత్, సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# కత్తితో దాడి

– ఇరువురు మహిళలకు తీవ్ర గాయాలు

**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** యువకుడు కత్తితో దాడి చేసి ఇరువురు మహిళలను తీవ్రంగా గాయపరిచిన సంఘటన ఏలేశ్వరం మండలం తిరుమల గ్రామంలో మంగళవారం జరిగింది. ఈ సంఘటనకు సంబంధించి స్థానికులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. రామకుర్తి అప్పలరాజు భర్త సూరిబాబు (లేటు) వీరికి ఇద్దరు ఆడపిల్లలు,పెద్ద కుమార్తె కేసనశెట్టి నాగ దుర్గ సాయి భర్త మణికంఠ స్వామి,చిన్న కుమార్తె దుర్గాదేవి (22), ఆరు నెలల క్రితం పెంటపాటి హరిబాబుతో విడాకులు తీసుకున్నారు. కానూరి సత్యతో దుర్గాదేవి ప్రేమ వివాహం జరిగింది. పెంటపాటి హరిబాబు మంగళవారం సాయంత్రం తిరుమలి గ్రామం అత్తవారింటికి వచ్చి వివాదానికి దిగి కత్తితో విరంగం చేశాడు. అత్తగారైన రామకుర్తి అప్పలరాజును, మెడపై కొడవలితో దాడి చేశాడు. అలాగే అడ్డువచ్చిన వదిన నాగ దుర్గా సాయిని విచక్షణారహితంగా కొడవలితో నరికాడు. దీంతో ఆమెకు రెండు చేతులకు తీవ్రమైన గాయాలయ్యాయి. కాగా స్థానికులు బంధువులు హుటా హుటిన గాయపడ్డ మహిళలను ఏలేశ్వరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించారు. ప్రథమ వైద్య సేవలు అందించి అత్తగారైన రామకుర్తి అప్పలరాజు పరిస్థితి విషమంగా ఉండటంతో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. అయితే విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు ఆసుపత్రికి వచ్చి క్షతగాత్రులను పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# నెలమూరులో ఎస్సీ ఏరియాలో సిసి రోడ్ నిర్మాణం

**పెనుమంట్ర ,మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ఆదేశాల మేరకు పెనుమంట్ర మండలం నెలమూరు గ్రామం ఎస్సీకాలనీ 9,10వ వార్డులలో గోనమండ ఆదిమూర్తి ఇంటి నుండి ఎంపీపీ స్కూల్ స్పెషల్ ఎస్సీ ఏరియాలో సిసి రోడ్ నిర్మాణం కొరకు మండల పరిషత్ 15వ ఆర్థికసంఘం నిధుల గ్రాంట్‌నుండి కేటాయించ బడిన 5 లక్షల రూపాయలతో మంగళవారం పనులు ప్రారంభించామని గ్రామసర్పంచ్‌కుచర్లపాటి మంగతా యారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు వెంకటపతి రాజు, పంచాయతీ సెక్రెటరీ వేదాల పవన్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ వెంకటేష్ బాబు,మండల జనసేన పార్టీ అధ్యక్షులు కోయ వెంకట కార్తీక్,మాజీ సర్పంచ్, ఆలమూరు సొసైటీ చైర్మన్ కోయ నాగ పోతురాజు, నాయకులు కొండేటి నాగరాజు, జనరల్ సెక్రటరీ కొండేటి సూర్య నారాయణ, మండల ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు తోడేటి రాబిన్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# కానూరు బీసీ హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన తహసిల్దార్ నిరంజన్

**పెరవలి, మేజర్ న్యూస్ :** కానూరు గ్రామంలోని బీసీ బాలికల హాస్టల్ ను నవంబర్ 4వ తేదీ మంగళవారం పెరవలి తాసిల్దార్ కే నిరంజన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్లోని విద్యార్థినుల హాజరును పరిశీలించారు. హాస్టల్ లో ఉండవలసిన హాజరు పదిమంది విద్యార్థులకు గాను పదిమంది ఉన్నట్టు కనుగొన్నారు. హాస్టల్ పరిసరాలు శుభ్రంగా శానిటేషన్ బాగున్నట్లు ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఆహారం సరిగ్గా ఉందో లేదో పిల్లల్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వార్డెన్ ను పిల్లల సంఖ్యను పెంచడానికి ప్రయత్నించమని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వెంట పెరవలి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్,కానూరు వీఆర్వో కొమ్మిశెట్టిరాజశేఖర్ వీఆర్ఏలు పాల్గొన్నారు.



## ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడు చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

లబ్ధిదారులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు చెక్కులను లబ్ధిదారులున్న గ్రామాల్లోనే వారి ఇండ్లకు వెళ్లి అందజేయాలని పార్టీ కార్యకర్తలకు ఆమె పిలుపునిచ్చారని అందుకనుగుణంగా తమంతా కలిసి లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించామని తెలిపారు.

ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న పలువురు లబ్ధిదారులు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ...మా కష్టాన్ని గుర్తించి సాయం అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకి, గాయపడినప్పటికీ ప్రజల పట్ల ప్రేమను చూపిస్తూ, ప్రజా క్షేమం కోరుతూ సేవా కార్యక్రమాలు ఆపని అనంత లక్ష్మి సేవా మనసును లబ్ధిదారులు ప్రశంసిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

# సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

మొదటిపేజీ తరువాయి

మాట్లాడి, వెంటనేపరిష్కారంచేయాలని సూచించారు. అలాగే పరిష్కారం కాని సమస్యలు ఉంటే ఎందుకు పరిష్కారం కాలేదో లబ్ధిదారునికి తెలియ జేస్తూ తనకు సమస్య పురోభివృద్ధి పై ఎప్పటికప్పుడు తెలియ జేయాలని సూచించారు. సాధ్యమైనంత వరకూ ప్రజలతో సక్రమంగా, మంచిగా వ్యవహరిస్తూ వారి సమస్యలు పరిష్కారం చేయాలని సూచించారు. అలాగే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలకు వచ్చేవారి పట్ల మర్యాద పూర్వకంగా వ్యవహారం చేస్తూ కూటమి ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా బాధ్యతాయుతంగా సాగాలని సూచించారు. కూటమి ప్రభుత్వం పూర్తి పారదర్శకంగా ఉంటుందని

ఎలాంటి అపోహలకు ప్రజలు గురి కావద్దని హితవు పలికారు. ఎలాంటి సమస్యలు ఉన్నా ముందుగా స్థానిక నాయకులు దృష్టిలో పెట్టి పరిష్కారం కాకపోతే తన దృష్టిలో పెట్టాలని సూచించారు. అలాగే సమస్యలపై వినతులు స్వీకరించి త్వరగా పరిష్కారం అయ్యేలా చూస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో ఎ ఎమ్ సి చైర్మన్ లోతా లక్ష్మణరావు, రాష్ట్ర నూర్ భాషా కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ సుభానీ, రంపచోడవరం మండల పార్టీ అధ్యక్షులు పెంటపాటి అనంత మోహన్, ఎటపాక పిఏసిఎస్ చైర్మన్ మాచినేని రాజేష్, వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, పెనుబల్లి సాయిబాబు, బాచినేని మల్లేశ్వరరావు, నలజాల మధు, సూర్యనారాయణ, కిలారి ప్రసాద్, సంద్ర రఘు, పాయం దేవి, పూసం రాఘవయ్య, చేకూరి కృష్ణయ్య, గారపాటి శేఖర్, రాజవొమ్మంగి నుండి మాజీ సొసైటీ అధ్యక్షులు గణజాల తాతారావు, బొరంగి అనుదీప్, చెక్కా పండు, వాసంశెట్టి గంగ, నమ్మి అప్పారావు, జెట్టి మధు, ముర్ల వీరబాబు, ప్రసాద్, చెక్క లోవరాజు, ఎలిశెట్టి భద్రరావు పాల్గొన్నారు.

## రూ.11 కోట్లతో జంక్షన్లు,బీటీ రోడ్ల అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి

**–రోడ్ల దెబ్బతీత – గుంతల పూడ్చివేతకు చర్యలు**

వర్షాల కారణంగా నగరంలో రోడ్లు దెబ్బతిన్నాయని, మొత్తం 507 పాట్‌హోల్స్‌లో 79ను ఇప్పటికే పూడ్చివేసి, మిగతావి దశలవారీగా పూర్తి చేస్తామని ఎమ్మెల్యే వాసు తెలిపారు.

కంబాలచెరువు నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. నగర రోడ్ల పునరుద్ధరణతో పాటు ప్రధాన జంక్షన్ల అభివృద్ధి కూడా చేపడుతున్నట్లు వివరించారు.

**– నగరాభివృద్ధి ప్రాజెక్టులు – జంక్షన్లు, బీటీ రోడ్లు**

ఎన్‌క్యాప్ నిధుల ద్వారా పలు ప్రధాన రోడ్ల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేశామని ఎమ్మెల్యే వాసు తెలిపారు.

రూ.95 లక్షలతో 12వ వార్డు సోమాలమ్మ ఆలయ రోడ్,
రూ.1.95 కోట్లతో వీఎల్‌పురం–మోరంపూడి కనెక్ట్ రోడ్,
రూ.1.80 కోట్లతో బైబిల్ ప్లేస్–ఆర్ట్స్ కాలేజ్ కనెక్ట్ రోడ్,
రూ.46 లక్షలతో సిటీఆర్ఐ–క్వారీ మార్కెట్ రోడ్,
రూ.90 లక్షలతో దానవాయిపేట–బైపాస్ కనెక్టివిటీ రోడ్,
రూ.70 లక్షలతో రామాలయం, వీఎల్‌పురం జంక్షన్లు,
రూ.98 లక్షలతో 11వ వార్డు కెవిఎం షాపింగ్ మాల్ సమీప రోడ్,
రూ.90 లక్షలతో 9వ వార్డు జెఎన్ రోడ్,
రూ.80 లక్షలతో 10వ వార్డు గాదాలమ్మ రోడ్,
రూ.83 లక్షలతో తారకరామా నగర్ రోడ్,
రూ.26 లక్షలతో నారాయణపురం–అవ్రోడ్ కనెక్టివిటీ రోడ్‌లకు టెండర్లు ఈ నెలాఖరులోపు పిలుస్తామని తెలిపారు.

నగర అభివృద్ధి కార్యక్రమాలు నిర్మాణాత్మకంగా కొనసాగుతున్నాయని, ప్రజల సౌకర్యం కోసం ప్రతి పనిని ప్రాధాన్య క్రమంలో పూర్తి చేస్తామన్నారు.

# మాతా శిశు మరణాలపై ఉద్యమం ఉధృతం

**– 10న ఐటీడీఏ ముట్టడి**

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** రంపచోడవరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వరుసగా సంభవిస్తున్న మాతా శిశు మరణాలకు బాధ్యులైన హాస్పిటల్స్ డాక్టర్లు, సిబ్బందిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 10వ తేదీన రంపచోడవరం ఐటీడీఏ ముట్టడి తలపెట్టినట్లు ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను తెలియజేశారు. రంపచోడవరం మండలం నరసాపురం గ్రామంలో వైద్యుల నిర్లక్ష్యం కారణంగా మృతి చెందిన గిరిజన మహిళ కోటం బాపనమ్మ, శిశువు సంతాప సభ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొద్దిసేపు మౌనం పాటించి, మృతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కుంజా శ్రీను మాట్లాడుతూ రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో సిబ్బంది నిర్లక్ష్యం, డాక్టర్ల చేతకానితనం, సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా ఈనాలుగు నెలల్లో నాలుగు మరణాలు సంభవించాయని ఆవేదన వ్యక్తం చేసారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఏం జరిగినా అమాయక ఆదివాసులు నోరు తెరిచి అడగరని ఏరియా ఆసుపత్రి సిబ్బంది, డాక్టర్లు, అధికారులకు అలుసైపోయిందని, ఆదివాసులు గర్జిస్తే ఎలా ఉంటుందో ఉద్యమం ద్వారా చూపిస్తామని ఆయన హెచ్చరించారు. బాధితులు తరపున ఆదివాసీ సంక్షేమ పరిషత్ తరపున మాతా శిశు మరణాలకు కారుకులైన వారిపై చర్యలు తీసుకోవాలని రంపచోడవరం ఐటీడీఏ, సబ్ కలెక్టర్, జిల్లా కలెక్టర్, రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్, జాతీయస్థాయిలో ఎస్టీ కమిషన్, ఉమెన్ కమిషన్, మానవ హక్కుల కమిషన్‌కు ముందస్తుగా ఫిర్యాదు చేసామన్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయి అధికారులు చర్యలు తీసుకోవడం ఆలస్యమైనప్పటికీ స్థానిక ఐటిడిఏ పిఓ, సబ్ కలెక్టర్, జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. నరసాపురం గ్రామస్తురాలైన కోటం బాపనమ్మ, ఆమె బిడ్డ మృతికి ప్రధాన కారకులు రంపచోడవరం ఏరియా ఆసుపత్రి సిబ్బంది, డాక్టర్లు నని అన్నారు. అధికారులు కఠిన చర్యలు తీసుకుంటారని ముందుగా వినతిపత్రాలు ద్వారా ఫిర్యాదు చేసామని, అయినప్పటికీ బాధితులు, ఆదివాసి సంక్షేమ పరిషత్ చేసిన ఫిర్యాదులను అధికారులు పట్టించుకోవడంలేదని, అందుకే ఐటీడీఏ ముట్టడి కార్యక్రమం నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ ముట్టడి కార్యక్రమం తొలుత ఏరియా ఆసుపత్రి లో చేయాలని అనుకున్నప్పటికీ ప్రజల ఆరోగ్య భద్రత తదితర విషయాలను దృష్టిలో పెట్టుకొని ముట్టడి కార్యక్రమం ఐటీడీఏ ముందు తలపెట్టడం జరిగిందని ఆయన తెలియజేశారు. ఈ ముట్టడికి ఆదివాసీ ప్రజలు, ఆదివాసి సంఘాలు, రాజకీయ పార్టీలు అందరు కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. రాజకీయ పార్టీలు కేవలం ఓట్లు వచ్చినప్పుడే ప్రజలను గుర్తించడం కాదని, ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు పార్టీ జెండాలు, ఎజెండాలను పక్కనపెట్టి ఆదివాసులు ప్రాణాలు కోసం ప్రశ్నించే తత్వం ఉండాలని ఆయన సూచించారు. ఈ ఉద్యమంలో ప్రజలంతా రాజకీయాలకతీతంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.



ఈ కార్యక్రమంలో కోటం బాపనమ్మ భర్త కోటం రాజన్న దొర, వారి కుటుంబ సభ్యులు, ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు తీగల బాబురావు, డివిజన్ అధ్యక్షుడు మోడిద నూకరాజు, డివిజన్ ప్రధాన కార్యదర్శి చోడి ప్రదీప్ కుమార్ దొర, డివిజన్ కోఆర్డినేటర్ పీట ప్రసాద్, నాయకులు కారు అరుణ్ కుమారి, పొడియం అరుణకుమారి, కంగలఅబ్బాయి దొర, శివ, పొడియం నాగన్న దొర తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు శాస్త్రీయ పరిజ్ఞానం పెంపొందించాలి



**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్ :** విద్యార్థులకు శాస్త్రీయ పరిజ్ఞానం పెంపొందించేందుకు చిన్నతనం నుండి సైన్స్ పై అవగాహన కల్పించాలని మండల విద్యాశాఖ అధికారి సిహెచ్ నరేంద్ర రాయ్ అన్నారు.స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీలను మంగళవారం నిర్వహించారు. ఈ పోటీలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోర్సా సుబ్బలక్ష్మి, జనవిజ్ఞాన వేదిక జిల్లాకమిటీ మెంబర్ గుర్రం గంగాధర్ ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి సిహెచ్ నరేంద్ర రాయ్ మాట్లాడుతూ శాస్త్రీయ విజ్ఞానం ఎంతో కీలకమని అందుకు జన విజ్ఞాన వేదిక చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమని కొనియాడారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సుబ్బలక్ష్మిమాట్లాడుతూ సమాజాభివృద్ధికిసైన్స్‌ఎంతో దోహదపడుతుందని తెలిపారు.ఈ పోటీల్లో మండలంలోని మొత్తం 11ఉన్నత పాఠశాలలకు చెందిన 33 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ పోటీలో తెల్లవారిగూడెం గిరిజన సంక్షేమ ఉన్నత పాఠశాలకు చెందిన చోడెం ఊహ,చవలం విజయ శ్రీ,పోశం అను మొదటి బహుమతి ,సాధించారు.అంతర్వేది గూడెం గిరిజన సంక్షేమ ఉన్నత పాఠశాల విద్యార్థులు వెట్టి మంగరాజు,కొవ్వాసు మోహన్,పట్ల నాగబాబు ద్వితీయ బహుమతి సాధించారు. గెలుపొందిన వారికి మెమెంటో,ప్రశంసాపత్రం,మెడల్ అందజేశారు.విజయం సాధించిన విద్యార్థులు ఈనెల 23వ తేదీన ఏలూరులో జరిగే జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యి నట్లు జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ మెంబర్ గుర్రం గంగాధర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అయినపర్తి ఏసుదాసు,పైదా కనకదుర్గ, మల్లవెల్లి గణేష్ మండలంలోని సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకున్న భక్తులు

**పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం మండలం, వాలుతిమ్మా పురం గ్రామంలో వేంచేసియున్న శ్రీ ఆంజనేయస్వామివారిని మంగళ వారం భక్తులు ఉదయం నుంచి దర్శించుకోవడం జరిగింది. కార్తీక మా సం పురస్కరించుకుని చుట్టుప్రక్కల పరిసర గ్రామాల ప్రజలే కాకుండా, పెద్దాపురం నుండి భక్తులు విచ్చేసి శ్రీ ఆంజనేయ స్వామివారిని దర్శించుకున్నారు.

దేవస్థానం కార్యనిర్వాహణాధికారి బిక్కిన వెంకట్రాయ చౌదరి ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా స్వామివారి దర్శనానికి ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది బిక్కిన నాని, దేవస్థాన పూజారి, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## చెకుముకి జన విజ్ఞాన మండల స్థాయి పోటీలు



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరంలో చెకుముకి జ్ఞాన విజ్ఞాన మండల స్థాయి పోటీలలో లెనోరా హైస్కూల్ విద్యార్థులు ప్రథమ బహుమతి సాధించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్, మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ 1, మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ 2, యూటిఎఫ్ జిల్లా అధ్యక్షు లు విశ్వరాజ్, యుటిఎఫ్ మెంబర్స్ సూరిబాబు, సనాతన బాబు, వెంగళరావు,అనిల్ బాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. దేవీపట్నం మండలంలో :జన విజ్ఞాన వేదిక ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో దేవిపట్నం మండలం ఇందుకూరుపేట జడ్పీ హైస్కూల్‌లో మండల స్థాయి చెకుముకి సైన్సు సంబరాలను మండల విద్యాశాఖ అధికారి ఎం. త్రిమూర్తులు, ఇందుకూరుపేట జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు వి.ముత్యాలరావుచే ప్రారంభించడం జరిగింది. మండలం పరిధిలోని నాలుగు హైస్కూల్స్‌కి చెకుముకి సైన్స్ పరీక్ష నిర్వహించగా ప్రథమ స్థానం దామనపల్లి ఆశ్రమ పాఠశాల విద్యార్థులు మండల స్థాయిలో గెలుపొందడం జరిగింది. అదేవిధంగా మండల స్థాయిలో హాజరైన విద్యార్థులు అందరికీ సర్టిఫికెట్స్ అందజేయడం జరిగింది. దేవీపట్నం సర్పంచ్ కుంజం రాజమణి, రిటైర్డ్ ఉపాధ్యాయులు కె.కె.ఎస్.జనక్ విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ అధ్యక్షులు కె.శ్రీనివాస్ దొర, ప్రధాన కార్యదర్శి కె.చిన్నిబాబు, మహిళా కార్యదర్శి కె.శీతారత్నం, హైస్కూల్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలలో 'ఆదిత్య' విద్యార్థిని ప్రతిభ



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక సాంబమూర్తినగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థిని జాతీయస్థాయి పోటీలలో విశేష ప్రతిభ కనపరిచిందని కళాశాల పిన్సిపాల్ కె.కరుణ తెలిపారు.రామకృష్ణ మిషన్ వారి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం జరిగే రాష్ట్రస్థాయి పోటోలలో ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు 200 మంది వరకు పాల్గొన్నారు. అందులో తృతీయ సంవత్సరం విద్యార్థిని ఎమ్.సత్య నాల్గవ బహుమతిని సంపాదించుకున్నందుకు ఆదిత్య విద్యా సంస్థల అధిపతి డా॥ నల్లమిలి శేషారెడ్డి, ఆదిత్య డిగ్రీ కళాశాల సెక్రటరి డా॥ ఎన్.సుగుణ రెడ్డి, కళాశాల పిన్సిపాల్ కె.కరుణ, వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ పి.సురేఖ దేవి తదితరులు అభినందించారు.ఈ సందర్భంగా కళాశాల పిన్సిపాల్ కరుణ మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను ప్రేరేపించి, మానవ విలువలను పెంపొందించే ఇటువంటి పోటీలు నిర్వహిస్తున్న రామకృష్ణ సేవా సమితికి అభినందనలు తెలిపారు.

సూర్య
www.suryaa.com
మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678
అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే





**- ప్రతి విద్యార్థి నైతిక విలువలు, క్రమశిక్షణ కలిగి వుండాలి**
**- సైబర్ అవగాహనతో ఆన్‌లైన్ మోసాలకు చెక్**


**కాకినాడ,మేజర్‌న్యూస్ :** జవహర్‌లాల్‌నెహ్రూటెక్నాలజికల్ యూనివర్సిటీ కాకినాడ,యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కాకినాడలోని ఎన్.ఎస్.ఎస్.యూనిట్లు, కాకినాడజిల్లా పోలీస్‌అధికారులతో సంయుక్తంగా "డ్రగ్ అబ్యూస్,సైబర్ క్రైం&క్రైం అగైనెస్ట్ వుమెన్' అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జేఎన్టీయూకే ఉపకులపతి ప్రొ.సి.ఎస్.ఆర్.కే. ప్రసాద్, కాకినాడ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ జి.బిందు మాధవ్, కాకినాడ సబ్ డివిజన్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ పాటిల్ దేవరాజ్ మనీష్ హాజరైనారు.జి.బిందు మాధవ్ విద్యార్థులకు మత్తు పదార్థాల దుర్వినియోగం, సైబర్ నేరాలు మరియు మహిళలపై జరిగే నేరాలపై అవగాహన కల్పించారు. మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది. తాత్కాలిక ఆనందం కోసం తప్పు మార్గాలను ఎంచుకోవద్దు. ప్రతి విద్యార్థి నైతిక విలువలు, క్రమశిక్షణ మరియు సైబర్ అవగాహనతో ముందుకు సాగితేనే సురక్షిత సమాజాన్ని నిర్మించగలం" అన్నారు. విద్యార్థులు ఆన్‌లైన్ గేమ్స్ మరియు బెట్టింగ్‌ల బారిన పడకుండా పోస్టర్ల ద్వారా అవగాహన కల్పించారు. సందర్భంగా పాటిల్ దేవరాజ్ మనీష్ మాట్లాడుతూ, "ప్రస్తుత తరుణంలో మత్తు పదార్థాల దుర్వినియోగం, సైబర్ నేరాలు మరియు మహిళలపై జరుగుతున్న దాడులు సమాజానికి తీవ్రమైన సవాళ్లు. విద్యార్థులు సాంకేతికతను సమాజ అభివృద్ధికి వినియోగించాలి కానీ నేరాలకు సాధనంగా మార్చకూడదు, ప్రతి విద్యార్థి చైతన్యవంతుడై, ఇతరులకు అవగాహన కల్పించే మార్గదర్శకుడిగా మారాలి" అని అన్నారు.

ఈ కార్యక్రమాన్ని డాక్టర్ జీ.శ్యామ్‌కుమార్, జేఎన్టీయూకే ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్, ఎన్. రమణాజీ, ఎన్.ఎస్.ఎస్. యూనిట్-1 ప్రోగ్రామ్ ఆఫీసర్,ఎం.వి.ఎస్.వి. కిరణ్మయి, ఎన్.ఎస్.ఎస్. యూనిట్-2 ప్రోగ్రామ్ ఆఫీసర్, డాక్టర్ పి.వీరలక్ష్మి, ఎన్.ఎస్.ఎస్. యూనిట్-3 ప్రోగ్రామ్ ఆఫీసర్‌ల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. డాక్టర్‌ఎన్.మోహన్‌రావు,యూసీఈకే ప్రిన్సిపల్, విశ్వవిద్యాలయానికి చెందిన అధ్యాపకులు,డైరెక్టర్లు, విద్యార్థులు మరియు జిల్లా పోలీస్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తాడిపూడి చెరువులో అవినీతి కంపు

**- చెరువులో చేపలు చనిపోయి దుర్వాసనతో బతుకుతున్న ప్రజలు**
**- సబ్ లీజికిచ్చి సొమ్ములు చేసుకున్న లీజు దారుడు**
**- చోద్యం చూస్తున్న అధికారులు**

**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని తాడిపూడి గ్రామంలో గ్రామ పంచాయతీ చెరువు లీజు వ్యవహారంలో అవినీతి కంపు కొడుతుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామపంచాయతీ చెరువును మూడేళ్ల పాటు చేపలు పెంచుకునేందుకు లీజుకు తీసుకున్న లీజిదారుడు మరొకరికి సబ్ లీజుకి ఇచ్చాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. నిబ ంధనల ప్రకారం చెరువులో చేపలు పెంచుకునేందుకు లీజు దక్కించుకున్న వారే చెరువును నిర్వహించవలసి ఉండగా సబ్‌లీజుకి తీసుకుని వేరొక వ్యక్తి నిర్వహిస్తున్నా గ్రామ కార్యదర్శి, పాలకవర్గం పట్టించుకో కపోవడం పట్ల పలు విమర్శలకు దారితీస్తుంది. అలాగే చేపల చెరువు పెంపకందారుడు చేపలు చనిపోయి దుర్వాసనతో ఉన్న చెరువు గట్టును, చెరువును పరిశుభ్రంగా ఉంచవలసి ఉండగా తాడిపూడి గ్రామ పంచాయతీ చెరువు చెత్తా



చెదారంతో నిండి చేపలు చనిపోయి దుర్గంధం వెదజల్లుతూ అంటు రోగాలకు స్వాగతం పలుకుతోంది అని గ్రామస్తులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. గత కొద్ది రోజులుగా కురిసిన వర్షాలకు వర్షపు నీరుతో నిండి దుర్గంధం బారిన పడతామని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు చేపల చెరువు లీజిదారుడు తాడిపూడి చెరువును పరిశుభ్రంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని,సబ్ లీజుకు ఇవ్వకుండా లీజుదారుడే చేపలు పెంచుకోవాలని పలువురు కోరుతున్నారు.

# సహకార సంఘాల చట్టప్రకారం సొసైటీలు తనిఖీ చేయాలి



కాకినాడ,మేజర్‌న్యూస్ : సహకార సంఘాల చట్టప్రకారం సొసైటీలు తనిఖీ చేయాలని సొసైటీలో ప్రతి రుణాన్ని రైతులకు అందేటట్లు సూపర్వైజర్లు సందర్శించినప్పుడు చూడవలసిన బాధ్యత డిసిసి బ్యాంక్ సూపర్వైజర్లకు ఉందని తద్వారా సొసైటీలలో జరిగే అవకతవకలను అరికట్టడానికి అవకాశం కలదని డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి పేర్కొన్నారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో ప్రధాన కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ ఏర్పాటు చేసిన డిసిసి బ్యాంక్ ఎంప్లాయిస్‌కి క్వార్టర్లీ ఇన్స్పెక్షన్ అనే అంశం మీద స్వల్పకానికి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) హాజరై సొసైటీలలో తనిఖీ చట్టపరంగా బై లా ప్రకారంగా, రూల్స్ ప్రకారంగా చేయాలని, అవకతవకలకు పాల్పడినవారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని, రికవరీ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి ఎన్‌పిఎ తగ్గించాలన్నారు. రైతులకు మెరుగైన సేవలు అందించడానికి అందరు కృషి చేయవలసిన బాధ్యత ఉన్నది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ సీఈఓ పి.ప్రవీణ్ కుమార్, డివిజనల్ సహకార అధికారి పీవీఎం కుమార్, జిల్లా ట్రైనింగ్ ఇంచార్జ్ ఆదిమూలం వెంకటేశ్వరరావు, డీజీఎం శ్రీధర్ చౌదరి, ఎం.సూర్యనారాయణ మూర్తి, వై.రమేష్ డిసిసిబి సూపర్వైజర్లు, బ్యాంక్ మేనేజర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రూ.37.23 లక్షలు శృంగార వల్లభుడి హుండీ ఆదాయం



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, తొలి తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామి దేవస్థానం నందు కాకినాడ జిల్లా ఎండోమెంట్ అధికారి కె.నాగేశ్వరరావు, దేవదాయ శాఖ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ వి.ఫణీంద్ర కుమార్, దేవస్థాన ధర్మకర్తల మండలి ఛైర్మన్ మొయిళ్ళ సంధ్య, దేవస్థాన ధర్మకర్త మండలి సభ్యులు, తిరుపతి గ్రామ సర్పంచ్ మొయిళ్ళ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో హుండీల లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థాన కార్యనిర్వాహణాధికారి వడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వామివార్కి 126 రోజులకు గాను రూ.27,76,638/-, అన్నదానం హుండీల ద్వారా రూ.9,46,670/- సమకూరిందని మొత్తం రూ.37,23,308/- లు ఆదాయం సమకూరినట్లు కార్యనిర్వాహణాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కృష్ణ, సత్తిబాబు, రమేష్, దేవస్థాన అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణాచార్యులు, బ్యాంక్ సిబ్బంది, పోలీస్ మరియు రెవెన్యూ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ఆత్రేయపురంలో పేకాట శిబిరంపై దాడి

**- ఆరుగురు అరెస్ట్, రూ.2200 స్వాధీనం**

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ఆత్రేయపురం గ్రామంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పేకాట ఆడుతున్న 6 గురు వ్యక్తులని అదుపులో తీసుకుని వారి వద్ద నుండి 2200 రూపాయలు స్వాధీనపరచుకుని కేసు నమోదు చేసినట్లు ఆత్రేయపురం ఎస్సై రాము తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో పేకాట, కోడిపందాలు వంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఏజెన్సీలో ఆశ్రమ పాఠశాల విద్యార్థిని అదృశ్యం




**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలోని మారేడుమిల్లి గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఒక గిరిజన విద్యార్థిని అదృశ్యం కావడంపై మారేడుమిల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మారేడుమిల్లి మండలం చావడికోట గ్రామానికి చెందిన పల్లాల గంగాబాయి మారేడుమిల్లి గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుకున్నట్టు తెలిపారు. అయితే గిరిజన విద్యార్థిని గంగాబాయి మంగళవారం ఉదయం నుండి కనిపించడం లేదని సమాచారం. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు పాఠశాలకు వెళ్లి విచారణ జరుపుతున్నారు. అదృశ్యమైన విద్యార్థిని ఏమైంది పూర్తి వివరాలు అందాల్సి ఉంది.

## పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యం

**- తహశీల్దార్ వెంకటలక్ష్మి**



**పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** పరిసరాల పరిశుభ్రతపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అలాగే ప్రతీఒక్కరూ కార్యాలయ, తమ ఇంటి ఆవరణలో పరిశుభ్రంగా ఉంచుకో వడం వలన ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొంటుందని, తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మి తెలిపారు. మంగళవారం పెద్దాపురం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఆదేశం మేరకు కార్యాలయం చుట్టు ఉన్న పిచ్చి యొక్క లు, తుప్పలు,ప్రొక్లెయిన్‌తో పరిశుభ్రం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె వెంట సర్వేయర్ దేవుడు, వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# మడ అడవులు, చెత్తడి నేలను కాపాడి పర్యావరణాన్ని, ప్రజల ప్రాణాలను రక్షించండి



**– మడ అడవులను ఆక్రమిస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి**

**– సిపిఎం పార్టీ డిమాండ్**

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ప్రకృతిని మానవుడు రక్షిస్తే, ఆ ప్రకృతే మానవ ప్రాణాలను కాపాడుతుంది కానీ వ్యాపారమూ,లాభాలే పరమావిధిగా భావించే నేటి అక్రమ రియల్ ఎస్టేట్ వ్యాపారులు కాకినాడ రూరల్ తూరంగి పంచాయితీ పరిధిలో ప్రకృతి ప్రసాదించిన మడ అడవులను, చెత్తడి నేలను యదేచ్చగా ఆక్రమణలు సాగిస్తున్నారు. వీటిపై ప్రభుత్వ యంత్రాంగం తక్షణ చర్యలు తీసుకోవాలని, చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తున్న రియల్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తున్నది. తాళ్లరేవు వరకూ ఉన్న తీర ప్రాంత భూములు నేడు రియల్ ఎస్టేట్లుగా , చేపల చెరువులుగా, రొయ్యల చెరువులుగా మారిపోయాయి, వీటిపై సర్వే నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని సిపియం పార్టీ రూరల్ కార్యదర్శి తిరుమలశెట్టి నాగేశ్వర రావు డిమాండ్ చేశారు.సిపిఎం పార్టీ కాకినాడ రూరల్ మండల కమిటీ సమావేశం ఈరోజు తొట్టిపూడి రాజా అధ్యక్షతన సుందరయ్య భవన్లో జరిగింది. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ మోంథా తుఫానును సమర్థవంతంగా ఎదుర్కొని ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించిన జిల్లా అధికార యంత్రాంగానికి, ప్రభుత్వానికి సిపిఎం పార్టీ అభినందనలు తెలియజేస్తున్నది. అదే సందర్భంగా ప్రకృతి మనకి వరంగా ఇచ్చిన మడ అడవులను, చెత్తడి నేలలను తూరంగి అల్లూరు సీతారామరాజు కాలనీ సర్వేనెంబర్ 218లో చట్ట విరుద్ధంగా ఆక్రమణలు చేస్తున్న రియల్టర్లను నివారించడంలో ప్రభుత్వ యంత్రాంగం విఫలమై ందని ఆయన అన్నారు. 14 ఎకరాల్లో విస్తరించిన మడ అడవులు, చిత్తడి నేలలో 2 ఎకరాలను ఆక్రమించి పెంకె జైన్ కుమార్, సోం బాబులు అక్రమ కట్టడాలు కడుతున్నా ఇవి సిఆర్‌జెడ్ (కోస్టల్ రెగ్యులేటరీ జోన్) పరిధిలోకి వస్తున్నా రెవెన్యూ, పంచాయతీ, కుడా ప్రభుత్వ సంస్థలు ఏం చేస్తున్నాయని ఆయన ప్రశ్నించారు. దీనిపై వెంటనే తగ్గిన చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తున్నది. తుఫాను ముంపులను, సముద్ర కోతలను నివారించడంలో మడ అడవులు దానికి సపోర్టుగా చెత్తడి నేలలు ఎంతగానో ఉపయోగ పడుతున్నాయి. కాకినాడకు 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న హోప్ ఐలాండ్ భారీ తుఫానుల నుండి కాకినాడను కాపాడుతున్నది. ఈ మడ అడవులు లేని ఉప్పాడ ప్రాంతం సముద్రం అలలకు కోతకు గురవుతున్న అనుభవం మనం చూస్తున్నాం. ఈ మడ అడవులను, చిత్తడి నేలలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై, పర్యావరణ వేత్తలపై ఎంతగానో ఉందన్నారు.గతంలో వైసిపి హయాంలో దుమ్ములపేటలో మడ అడవులను ధ్వంసం చేసిన అంశంపై పర్యావరణవేత్తలు కేంద్ర స్థాయిలో పోరాటం చేయడం దానిని దుమ్ములపేట మడ అడవులను రక్షించుకోవడం ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. నేటి టిడిపి కూటమి పార్టీల హయాంలో జరుగుతున్న పర్యావరణ విధ్వంసం ఆపాలన్నారు. ఈ రెండు పార్టీలు అక్రమ సంపాదన కోసం ప్రకృతిని సహితం ఫణంగా పెడుతున్నాయి. ఈ మడ అడవులను చెత్తడి నేలలను మనం రక్షించుకోలేకపోతే దుమ్ములపేట నుండి ఏటిమొగ, ముత్తానగర్, మహాలక్ష్మి నగర్, అల్లూరి సీతారామరాజు కాలనీ, డ్రైవర్స్ కాలనీ, పగడాలపేట, ఉప్పలంక, తాళరేవు వరకూ పది ప్రాంతాలు భారీ ప్రమాదం పొంచి ఉన్నదని నాగేశ్వరరావు తెలియ జేశారు. ప్రభుత్వ యంత్రాంగం తక్షణం కదిలి తగిన చర్యలు తీసుకో వాలి. ప్రభుత్వం తీసుకొనే చర్యలను ప్రజలకు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలని సిపియం పార్టీ డిమాండ్ చేస్తున్న దన్నారు.ఈ సమావేశానికి పార్టీ జిల్లా కార్యదర్శి కరణం ప్రసాద్ హాజరయ్యారు. మండల కమిటీ సభ్యులు చింతపల్లి అజయ్ కుమార్, పెద్దంశెట్టి రామకృష్ణ, సిహెచ్ విజయ్ కుమార్, సూర్యంలు పాల్గొన్నారు.



# జిల్లా పరిషత్ స్కూల్ ప్లస్ విద్యార్థులకు మాదకద్రవ్యలపై అవగాహన

**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :** రాజవొమ్మంగి జిల్లా పరిషత్తైస్కూల్ ప్లస్ నందు విద్యార్థినలకు మంగళవారం మాదకద్రవ్యల పైస్థానిక ఎస్ఐ శివకుమార్ అవగాహన కల్పించారు. గంజాయి, ఉమెన్ సేఫ్టీ, సైబర్ ఫ్రాడ్స్ గురించి వివరించారు.శక్తి యాప్ ఫోన్ లో డౌన్ లోడ్ చేసుకోవడంవలన ఉపయోగాలు వివరించారు.అలానే రాజవొమ్మంగి గ్రామస్తులకు అవగాహన కల్పించారు.

# విష్ణు దంతవైద్యులచే ఆశాలకు అవగాహన సదస్సు

**– పెరవలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల ఆశా కార్యకర్తలకు అవగాహన**






**పెరవలి, మేజర్ న్యూస్ :** భీమవరంలోని విష్ణు దంత వైద్య కళాశాల ఆధ్వర్యంలో నవంబర్ 4వ తేదీ మంగళవారం పెరవలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని( ఆశ వర్కర్లు) ఆరోగ్య కార్యకర్తలకు 'ప్రథమ్' (నోటి ఆరోగ్య అవగాహన) కార్యక్రమాన్ని నిర్వహించారు.?విష్ణు డెంటల్ కాలేజీ వైద్యులు డాక్టర్ కె. శ్రీచైతన్య రామ్ నేతృత్వంలో జరిగిన ఈ శిక్షణలో ఆరోగ్య కార్యకర్తలకు నోటి ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించారు.?నోటి వ్యాధుల గుర్తింపు సాధారణ దంత వ్యాధులను గుర్తించడం. మరియు చికిత్స నోటి వ్యాధులు రాకుండా నివారించే పద్ధతులు, అందుబాటులో ఉన్న చికిత్సల గురించి వివరించారు.? దంత చికిత్స అవసరమైన వారిని మెరుగైన చికిత్సల కోసం దంత వైద్యులకు సిఫార్సు చేసేలా ఆరోగ్య కార్యకర్తలను సన్నద్ధం చేశారు.?ఈ కార్యక్రమం ద్వారా స్థానిక ప్రజలకు నోటి ఆరోగ్య సంరక్షణపై మరింత మెరుగైన సేవలు ఆరోగ్య కార్యకర్తల ద్వారా అందుతాయని విష్ణు డెంటల్ కాలేజీ డాక్టర్ కె.శ్రీ చైతన్య రామ్ తెలియజేశారు. మెరుగైన దంత చికిత్సల అవసరమైన వారిని పెరవలిలోని కో–ఆపరేటివ్ బ్యాంక్ ఎదురుగా, కొత్తపల్లి రోడ్డులో ఉన్న విష్ణు డెంటల్ కేర్ బ్రాంచ్‌కు రిఫర్ చేయవచ్చని తెలిపారు.కార్యక్రమం తరువాత, వారి సహకారానికి గాను పీహెచ్‌సీ వైద్య అధికారులకు మరియు సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెరవలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ రాజనాల ప్రసాద్, సూపర్వైజర్ రాజేష్, కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ తేజశ్రీ, సూపర్వైజర్ నాగేశ్వరరావు, సి హెచ్ ఓ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# అనారోగ్య బాధితులను పరామర్శించిన జనసేన నేతలు





**శంఖవరం, మేజర్ న్యూస్ :** ఇటీవల తలకు గాయమై చికిత్స చేయించుకొని ఇంటి వద్దనే వైద్యం పొందుతున్న కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం నెల్లిపూడి గ్రామానికి చెందిన వృద్ధురాలు నల్లల అనంతలక్ష్మిని జనసేన పార్టీ నేతలు, విజయవాడ ప్రాంతీయ రైల్వే వినియోగదారుల సలహా మండలి సభ్యులు గొర్లి నాగేశ్వరరావు, పూర్వపు తూర్పుగోదావరి జిల్లా టెలీకమ్యూనికేషన్స్ సలహా మండలి సభ్యులు మేకల కృష్ణ, జనసేన కాకినాడ పార్లమెంటరీ ఎన్నికల కమిటి సభ్యులు రావూరి వెంకటేశ్వరరావు మంగళవారం పరామర్శించారు. ముందుగా ఈ నేతలు ముగ్గురూ కత్తిపూడి జనసేన పార్టీ కార్యాలయం నుంచి నేరుగా నెల్లిపూడికి మధ్యాహ్నం 2.30 గంటలకు చేరుకుని అనంతలక్ష్మిని పలుకరించి ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసు కున్నారు. ఆమెకు ఇంకా వైద్యం అవసరమైతే జనసేన పార్టీ తరఫున తాము అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఈ అనంతలక్ష్మి ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా జనసేనపార్టీ కార్యదర్శి నల్లల రామకృష్ణ మాతృమూర్తి కావడం విశేషం. ఇదే మండలంలోని మండపం గ్రామ జనసేపార్టీ నాయకులు పోలం వెంకటరత్నం కాలుకి శస్త్రచికిత్స చేయించుకుని ఇంటి వద్ద వైద్యసహాయం పొందుతున్న పోలం వెంకటరత్నంను కూడా ఈ నాయక త్రయం పరామర్శించింది. ఆపత్కాలంలో జనసేన పార్టీ అండగా ఉంటుందని పోలం వెంకటరత్నంకు నాయక త్రయం అభయం ఇచ్చింది.

# విద్యార్థి శాసనసభ నిర్వహణకు పంపన పవిత్ర ఎంపిక



**కాజులూరు, మేజర్ న్యూస్ :** నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యార్థి శాసన సభ నిర్వహణకు గాను విద్యార్థులకు వివిధ దశలలో వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్ పోటీలు పాఠశాల, మండల, నియోజకవర్గ స్థాయిల్లో నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పల్లిపాలెం 8వ తరగతి విద్యార్థిని పంపన పవిత్ర పాఠశాల, మండలస్థాయిలో గెలుపొంది నవంబర్ 3న రామచంద్రపురం నియోజక వర్గ స్థాయి పోటీలో తుది మూడు స్థానాల్లో చోటు సంపాదించింది. ఈ విజయాన్ని పురస్కరించుకొని విద్యార్థిని పవిత్రను మంగళవారం నాడు పాఠశాల ప్రధానో పాధ్యాయులు మీరాసాహెబ్, గైడ్ టీచర్ షరీఫ్, ఉపాధ్యాయ బృందం మరియు యాజమాన్య కమిటీతో స్థానిక కవి మధునాపంతుల సత్యనారాయణమూర్తి అభినందించారు. అలాగే విద్యార్థిని తల్లిదండ్రులను దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు.

# అనుమానస్పద లారీ పరారీలో లారీ డ్రైవర్




**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట పట్టణ శివారు మాండవ్య నారా యణస్వామి ఆల యం సమీపాన వేట్లపాలెం వెళ్ళే కెనాల్ రోడ్లో అనుమా నస్పదంగా వెళుతున్న లారీని రెవెన్యూ అగ్రికల్చర్ అధికారులు మంగళవారం తనిఖీలు నిర్వహించారు. లారీ అనుమానస్పద లోడుతో వెళ్తుందన్న సమాచారంతో సామర్లకోట తాహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, అగ్రికల్చర్ ఏడిఈ దుర్గా లక్ష్మీ, ఏ.వో మురళీధర్‌లు తనిఖీలు నిర్వహించగా లారీ డ్రైవర్ పరారీ అయ్యారు. లారీని తనిఖీ చేయగా లారీలో కొన్ని బస్తాలు గుర్తించారు అది పొటాషియంగా అధికారులు భావిస్తున్నారు. పోలీసులకు వాహనాన్ని అప్పగించి లారీలో ఉన్న సరుకును ల్యాబ్‌కు పంపించి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

# విప్లవ అమరవీరుల స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాడాలి

**– ఏపీ ఆర్‌సిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల డిమాండ్**




**గండేపల్లి,మేజర్‌న్యూస్ :** జెడ్.రాగంపేట గ్రామంలో ఉన్న సీలింగ్ భూమిని ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలుగా కేటాయించాలని ఏపీ ఆర్‌సిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు డిమాండ్ చేశారు. గండేపల్లి మండలం జెడ్ రాగంపేట గ్రామం, ఎస్సీ పేటలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం,అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య ,పిడిఎస్యు (వి)'ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీ విముక్తి) ప్రజా సంఘాలఆధ్వర్యంలో విప్లవ అమరవీరుల సంస్మరణ సభను ఏపీ ఆర్‌సిఎస్ జిల్లా నాయకులు కె.రామలింగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈసభకు ప్రధాన వక్తగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు హాజరై మాట్లాడారు. ముందుగా గ్రామ పురవీధులలో ర్యాలీ నిర్వహించి, అనంతరం సభ నిర్వహించడం జరిగింది.సభలో రెండు నిమిషాలు మౌనం పాటించి విప్లవ అమరవీరులకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ సమాజంలో అందరూ సమానంగా బ్రతకాలని, వివక్షత, అస్పృశ్యత,దోపిడి, పీడన లేని సమాజం కోసం ఎందరో వీరులు తమ ప్రాణాలను తునప్రాయంగా అర్పించారని, కొనియాడారు.ముఖ్యంగా గోదావరిలోయ ప్రతిఘటన పోరాట యోధుడు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి,కామ్రేడ్ జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, కామ్రేడ్ రంగవల్లి అక్క, కామ్రేడ్ నీలం రామచంద్రయ్య వంటి అనేకమంది వీరులు నవంబర్ మాసంలోనే అమరులయ్యారని,అందుచేత నవంబర్ మాసం అంతా గ్రామ, గ్రామాన సభలు సమావేశాలు నిర్వహించాలని, ఏపీ ఆర్ సి ఎస్, ఏఐఎఫ్టియు, పిడిఎస్యు ( వి) , ప్రగతిశీల మహిళా సంఘం ( స్త్రీ విముక్తి) తదితర ప్రజా సంఘాల పిలుపులో భాగంగా సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జగ్గంపేట 11 న, కాకినాడ 15న, రంపచోడవరం 22న,రాజమండ్రి 25న సభలు జరుగుతాయని , ఈ సభలను ప్రజలు జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన ఇళ్ల స్థలాలు హామీను నేటికీ అమలు చేయలేదని విమర్శించారు. జెడ్ .రాగంపేట, నీలాద్రి రావు పేట గ్రామాలకు చెందిన దళిత ఇతర పేదలు ఉండడానికి ఇల్లు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. జెడ్. రాగంపేట గ్రామంలోని నిరుపయోగంగా ఉన్న సీలింగ్ భూములను పేదలకు ఇళ్ల స్థలాలుగా కేటాయించాలని రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో పోరాడుతున్న నేటికీ ప్రభుత్వం చొరవ చూపకపోవడం శోచనీయమన్నారు. ఒకపక్క ఇళ్ల స్థలాలు ఇస్తాము అని పెద్ద ఎత్తున ప్రసారం చేసుకుని స్థలం అందుబాటులో ఉన్న పేదలకు ఇవ్వకపోవడం చూస్తుంటే పెత్తందారులకు ఆ భూములను కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. తక్షణమే ఆ భూములను జెడ్. రాగంపేట, నీలాద్రి రావు పేట గ్రామాలలోని ఇల్లు లేని నిరుపేదలకు కేటాయించి పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, దోపిడి, పీడన, వివక్షత, అసమానతలు లేని సమాజం కోసం ప్రజలు ఐక్యంగా అమరుల పోరాట స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, ఏఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కుంచె అంజిబాబు,పిడిఎస్యు (వి) రాష్ట్ర కార్యదర్శి కడితి సతీష్, ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీ విముక్తి) నాయకులు రెడ్డి దుర్గాదేవి, నాగమణి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# అనారోగ్య బాధితులను పరామర్శించిన జనసేన నేతలు



**శంఖవరం, మేజర్ న్యూస్ :** ఇటీవల తలకు గాయమై చికిత్స చేయించుకొని ఇంటి వద్దనే వైద్యం పొందుతున్న కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం నెల్లిపూడి గ్రామానికి చెందిన వృద్ధురాలు నల్లల అనంత లక్ష్మిని జనసేన పార్టీ నేతలు, విజయవాడ ప్రాంతీయ రైల్వే వినియోగదారుల సలహా మండలి సభ్యులు గొర్లి నాగేశ్వరరావు, పూర్వపు తూర్పు గోదావరి జిల్లా టెలీకమ్యూనికేషన్స్ సలహా మండలి సభ్యులు మేకల కృష్ణ, జనసేన కాకినాడ పార్లమెంటరీ ఎన్నికల కమిటి సభ్యులు రావూరి వెంకటేశ్వరరావు మంగళవారం పరామర్శించారు. ముందుగా ఈ నేతలు ముగ్గురూ కత్తిపూడి జనసేన పార్టీ కార్యాలయం నుంచి నేరుగా నెల్లిపూడికి మధ్యాహ్నం 2.30 గంటలకు చేరుకుని అనంతలక్ష్మిని పలుకరించి ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఆమెకు ఇంకా వైద్యం అవసరమైతే జనసేన పార్టీ తరఫున తాము అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.

ఈ అనంతలక్ష్మి ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా జనసేనపార్టీ కార్యదర్శి నల్లల రామకృష్ణ మాతృమూర్తి కావడం విశేషం. ఇదే మండలం లోని మండపం గ్రామ జనసేపార్టీ నాయకులు పోలం వెంకటరత్నం కాలుకి శస్త్రచికిత్స చేయించుకుని ఇంటి వద్ద వైద్యసహాయం పొందుతున్న పోలం వెంకటరత్నంను కూడా ఈ నాయక త్రయం పరామర్శించింది. ఆపత్కాలంలో జనసేన పార్టీ అండగా ఉంటుందని పోలం వెంకటరత్నంకు నాయక త్రయం అభయం ఇచ్చింది.

# రాజమహేంద్రవరం ట్రైనింగ్ హబ్‌గా మారనుంది

**– డిగ్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు**

**సదర్లాండ్ గ్లోబల్ సర్వీసెస్ శిక్షణా కార్యక్రమం**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** జిల్లాకు చెందిన యువతకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు, అవసరమైన శిక్షణా సదుపాయాలను కల్పించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో సదర్లాండ్ గ్లోబల్ సర్వీసెస్ కంపెనీ ఇండియా క్యాంపస్ హెడ్ మెర్లిన్ కలెక్టర్ కీర్తి చేకూరి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా సదర్లాండ్ సంస్థ రాజమహేంద్రవరం లో ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేయడం, అలాగే డిగ్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు 60 రోజులపాటు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం వంటి అంశాలను వివరించారు. సదర్లాండ్ గ్లోబల్ సర్వీసెస్ ద్వారా విద్యార్థుల్లో ఉన్న లినైపుణ్యాలు, సృజనాత్మక ఆలోచనలు (ఇన్నోవేటివ్ ఐడియాలజీ)లిను ప్రోత్సహిస్తూ, వివిధ ప్రాజెక్టులు రూపొందించేలా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.శిక్షణ అనంతరం సర్టిఫికేట్‌తో పాటు సదర్లాండ్ సంస్థలోనే ఏటా ?2.5 లక్షల నుండి ?3.5 లక్షల వరకు జీతంతో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు మెర్లిన్ వివరించారు. రాజమహేంద్రవరంలో మూడు ట్రైనింగ్ సెంటర్లు మరియు ఒక ఇంక్యుబేషన్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేసి నగరాన్ని ట్రైనింగ్ హబ్‌గా అభివృద్ధి చేయాలన్న సంకల్పం ఉన్నదని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేయడంలో వికాస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. లచ్చారావు చొరవను కలెక్టర్ కీర్తి చేకూరి మెచ్చుకున్నారు.యువత ఉపాధి అవకాశాల విస్తరణలో ఆయన చూపిస్తున్న నిబద్ధత, కార్యనిర్వహణ తీరును అభినందించారు. ఈ సమావేశంలో వికాస్ మేనేజర్ పి. శ్రీకాంత్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## తీపర్రు ముక్కామల గ్రామాలలో ట్రైనీ ఐసిఆర్పీలకు శిక్షణ



**పెరవలి, మేజర్ న్యూస్ :** తీపర్రు, ముక్కామల గ్రామాలలో నవంబర్ 4వ తేదీ మంగళవారం జిల్లాస్థాయి ట్రైని ఐసిఆర్పిలకు రెండవ రోజు శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఏటీఎం నిరంతర ఆదాయం ఏ గ్రేడ్ మోడల్ పైన శిక్షణ జిల్లాస్థాయి ప్రకృతి వ్యవసాయ శిక్షణ అధికారులు రామకృష్ణ గ్రామంలో మహిళా రైతులు నల్లి మహాలక్ష్మి, పాతూరి మనోరంజని, పట్నూరి దుర్గ వారి ఏటీఎం ఫీల్డ్స్‌లో ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. మరియు పట్నూరు నాగేశ్వరావు గ్రేడ్ 5 అంచేల పంటలు విధానం అరటిలో నేల సత్తువ కొరకు నవధాన్యాలు వేసిన ఫీల్డ్స్ చూపించి వాటిపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం గ్రామ సొసైటీ అధ్యక్షులు కంటిపూడి సూర్యనారాయణ, జెపిఈ రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిక్షణలోఈ శిక్షణలో జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి గౌతమ్ ఆధ్వర్యంలో పెరవలి మండలం ముక్కామల గ్రామంలో అక్కిన కాశీ విశ్వనాథం కు చెందిన ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రాన్ని సందర్శించడం జరిగింది. అదేవిధంగా ఘనజీవామృతం ద్రవ జీవామృతం కషాయాలు తయారీ మొదలగు ప్రకృతి వ్యవసాయ వనమూట్లు పని పరికరాలను సిబ్బందికి చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి డిడిటి దుర్గాదేవి, దేవి, వెంకట్రావు మండల ఇంచార్జి ఉమా, ప్రకృతి వ్యవసాయ సింబ్బంది పాల్గొన్నారు.

## జెడ్పీ హైస్కూల్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** మండలంలోని జిల్లా పరిషత్ గర్ల్స్ హై స్కూల్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి పి. రమేష్ డిసిసిబి సెక్రెటరీ ఎం.వెంకటేశ్వర రావు, మండల విద్యాశాఖ అధికారి పి. పుల్లయ్య సందర్శించడం జరిగినది. విద్యార్థులు యొక్క రీడింగ్ ఎబిలిటీ మరియు గణితం నందు ఫోర్ ఫండమంటాల్ ఆపరేషన్‌లను పరీక్షంచడం జరిగినది. విద్యార్థులు ను ఉదయం మరియు సాయంత్రం స్టడీ క్లాస్‌లో టీచర్స్ ఉండి పబ్లిక్ పరీక్షలకు తర్ఫీద్ ఇవ్వండిఅని ప్రధానోపా ధ్యాయులు విజయలక్ష్మిను ఉపాధ్యాయులను ఆదేశించడం జరిగినది.

## ముఖ్యమంత్రి సహాయనిధి

**– నలుగురు లబ్ధిదారులకు రూ.15 లక్షల చెక్కుల పంపిణీ**

**– ఎమ్మెల్సీ సోము వీర్రాజు**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య చికిత్సల నిమిత్తం మంజూరైన రూ.15 లక్షల చెక్కులను మంగళవారం స్థానిక ఎమ్మెల్సీ కార్యాలయంలో శాసనమండలి సభ్యులు సోము వీర్రాజు లబ్ధిదారులకు అందజేశారు. వైద్య చికిత్సల ఖర్చులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న దిగువ తరగతి కుటుంబాలకు ఈ ఆర్థిక సహాయం ఎంతో తోడ్పడుతోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తీగిరెడ్డి దుర్గాభవాని, పైల నూకరాజు, పీర్ ముఖార్జా షేక్, బోడేటి ప్రమోద్ కుమార్ లకు మొత్తం రూ.15 లక్షల చెక్కులు ఎమ్మెల్సీ సోము వీర్రాజు చేతుల మీదుగా అందచేయడం జరిగింది. ఈ పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేస్తూ నిజమైన లబ్ధిదారులకు నేరుగా ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకుంటున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి లబ్ధిదారుల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు ఎమ్మెల్సీ సోము వీర్రాజు తెలియ చేశారు.

# సైబర్ నేరాలపై అవగాహన



ధవళేశ్వరం,మేజర్‌న్యూస్ : ధవళేశ్వరం పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులకు బ్యాంకు ఖాతా నుండి అధిక మొత్తంలో సైబర్ నేరగాళ్ల ద్వారా కోల్పోతున్న సొమ్ము పై అవగాహన కల్పించేందుకు పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు యర్రమోతు ధర్మరాజు, ధవళేశ్వరం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ బి.అరుణ్ కుమార్ సౌజన్యంతో అసోసియేషన్ భవన్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు, బ్యాంకు ప్రతినిధులుగా విచ్చేసిన విభూతి బ్రదర్స్ సైబర్ నేరాలపై జరుగుతున్న దాడులను కూలంకషంగా బుర్రకథ రూపంలో హాస్యోక్తులతో వివరించారు, ఇటీవల అనేకమంది ఖాతాదారుల నుండి లక్షల రూపాయలు యదేచ్ఛగా దోపిడీ జరగడం ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియాలో చూస్తున్నామని తద్వారా జాగ్రతతో మెలగాలని తెలియపరిచారు, ధర్మరాజు మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులకు ఏటీఎం కార్డు ఇవ్వడం గానీ, కార్డు కవర్లో పిన్ నెంబర్ రాయటం కానీ, పిల్లలకు ఫోన్లు ఇవ్వడం ద్వారా ఇటువంటి అరాచకాలు జరిగే ప్రమాదం ఉంది, రకరకాల ఫేక్ వెబ్సైట్ లు మరియు ఫేక్ యాప్ ల ద్వారా కూడా సైబర్ నేరాలు జరుగుతున్నాయని, వాటిని ఓపెన్ చేసుకుని ఓ టి పి చెప్పడం వల్ల మన ఖాతాలో అమౌంట్‌కొల్లగొడుతున్నారని అన్నారు.అందువల్ల ఎట్టి పరిస్థితుల్లో డెబిట్ కార్డ్ నెంబర్ కానీ .ఓటిపి గానీ ఎవ్వరికీ చెప్పకూడదు అన్నారు. మీ ఏటీఎం కార్డు పాన్ కార్డు ఆధార్ కార్డు వంటి వివరాలు ఎవరైనా అడిగినట్లయితే బ్యాంకు సిబ్బందికి తెలియపరచడం, అవసరమైతే పోలీసుల సహకారం తీసుకోవాలని సూచించారు. ఈ రకమైన మోసం జరిగినప్పుడు వెంటనే సైబర్ క్రైమ్ వెబ్సైట్‌లో కంప్లైంట్ ఇవ్వాలని,బ్యాంక్ ఖాతా ను , ఏటీఎం కార్డ్ ను వెంటనే బ్లాక్ చేయమని బ్యాంక్ కస్టమర్ కేర్ సెంటర్‌కి తెలియజేయాలనే చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దువ్వూరి కామేశ్వర శర్మ, కోశాధికారి ఉర్రింకల సత్యనారాయణ, వెంపరాలవెంకటేశ్వర్లు, బండారురవీంద్ర, శ్రీరాములు,బుగ్గ సుబ్రహ్మణ్యం, ఎడిజెబి ప్రసాదరావు, రంగారావు, కొండ సూర్యనారాయణ, సమర్తకుర్తి సుబ్బారావు, కొంజర్ల వెంకటరత్నం, శ్రీరంగం వెంకటేశ్వరరావు, అంజూరి సూర్యరావు తదితరులు పాల్గొన్నారు, ఇటీవల ఇరిగేషన్ ఎంప్లాయిస్ కోపరేటివ్ సొసైటీ డైరెక్టర్ గాఎన్నికైన తోరం కేశవరావుని దుసశ్శాలువా పూమాలలతో సత్కరించారు,

# మైనారిటీల అభ్యర్థులకు ఉచిత శిక్షణ అవకాశం

- ఎస్ ఐ, కానిస్టేబుల్, ఏపీ టెట్, డీఎస్సీ, తదితర పోస్టుల కోసం జజుణవీ ద్వారా శిక్షణ
- ఈ డి - ఎమ్ సునీల్ కుమార్



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీస్ ఆర్థిక సంస్థ ఆధ్వర్యంలో, మైనారిటీల సంక్షేమ శాఖకు చెందిన మైనారిటీల విద్యా అభివృద్ధి కేంద్రం ద్వారా ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు వంటి మైనారిటీల అభ్యర్థులకు ఎస్ఐ, కానిస్టేబుల్, ఏపీ టెట్ డి ఎస్ సి, తదితర ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు మైనారిటీల ఫైనాన్స్ కార్పొరేషన్, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యనిర్వాహక సంచాలకులు ఎం. సునీల్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలియ జేశారు. ఆసక్తి గల అభ్యర్థులు ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ విధానంలో ఈ శిక్షణను పొందవచ్చు అని తెలియ చేశారు. ఆసక్తి కలిగి ఉండి అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను http://apcedmmwd.org వెబ్‌సైట్‌లో పేర్లు నేరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాల కోసం అభ్యర్థులు జజుణవీ గాటటఅవ, భవానీపురం, విజయ వాడ - 520012, ఫోన్: 0866-2970567 నంబర్ ను కార్యాలయ పని దినాలలో సంప్రదించవచ్చని తెలిపారు. నిరుద్యోగ మైనారిటీల యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.



### మంచిరాజు సీతారామారావు మృతికి పలువురు సంతాపం

పెరవలి,మేజర్‌న్యూస్ : ఖండవల్లి గ్రామ వాస్తవ్యులు పెనుమంట్రలో పంచాయతీ కార్యదర్శిగా పని చేయుచున్న మంచిరాజు నాగ సత్య సూర్య సీతారామారావు(57) అనారోగ్య కారణాలతో నవంబర్ 2 వ తేదీ ఆదివారం రాత్రి ఆకస్మికంగా మృతిచెందారు. ప్రస్తుతం పెనుమంట్ర గ్రామ పంచాయితీ గ్రేడ్‌వన్ పంచాయితీ కార్యనిర్వ హణాధికారిగా పనిచేయుచున్న మంచిరాజు సీతారామారావు కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ అనారోగ్యం కారణంగా మృతి చెందారు. ఆయనకు భార్య ఒక కుమారుడు ఉన్నారు. పెరవలి మండలం ఈనాడు విలేఖరి మంచిరాజు శ్రీనివాస్ కు సోదరుడు అయిన సీతారామారావు మృతికి పెరవలి ఎంపిపి కార్పొర్ల సీతారాం ప్రసాద్, ఖండవల్లి సొసైటీ అధ్యక్షులు భూపతి రాజు రవివర్మ, సర్పంచ్ పులిదిండి నాగరాజు, పెరవలి మండలం ప్రెస్ క్లబ్ సభ్యులు సంతాపం తెలియజేశారు.

# సోషల్ మీడియా వేదికల్లో వ్యక్తిగత వివరాలు వద్దు

- సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి
- పిఠాపురం పట్టణ ఎస్సై వి.మణికుమార్



పిఠాపురం, మేజర్ న్యూస్ : సోషల్ మీడియా వేదికల్లో వ్యక్తిగత వివరాలు షేర్ చేయవద్దని, యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని, సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండి అవగాహన కలిగి ఉండాలని పిఠాపురం పట్టణ ఎస్సై వి. మణికుమార్ అన్నారు. తన సిబ్బందితో కలిసి మంగళవారం పిఠాపురం ఆర్.ఆర్.బీ హెచ్.ఆర్ కాలేజీలో సైబర్ క్రైమ్, యాంటీ డ్రగ్స్ మరియు మహిళా భద్రత వంటి ముఖ్య అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. నేటి సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాలు, మత్తు పదార్థాల వినియోగం మరియు మహిళలపై జరిగే నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎస్సై వి. మణికుమార్ మాట్లాడుతూ... సోషల్ మీడియా వేదికల్లో వ్యక్తిగత వివరాలు పంచుకోవడంలో జాగ్రత్తలు తీసుకోవాలని, అనుమానాస్పద లింకులు లేదా ఆన్‌లైన్ ఆఫర్లను నమ్మరాదని, బ్యాంకు ఓటీపీ లు, పాస్‌వర్డ్‌లు ఎవరికీ చెప్పకూడదని, సైబర్ మోసాలు జరిగినప్పుడు వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్ లేదా www.cybercrime.gov.in వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. మత్తు పదార్థాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, వాటి విక్రయం లేదా వినియోగం గురించి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని, ఎవరైనా వేధింపులు లేదా అనుచిత ప్రవర్తన ఎదురైనప్పుడు శక్తి యాప్ ఉపయోగించుకోవాలని, వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. పోలీసు అధికారులు విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దుకోవాలని, సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వి.కేశవరావు, కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఇందిరానగర్ యూపిహెచ్సిలో వన్ డే - వన్ హెల్త్




పిఠాపురం, మేజర్ న్యూస్ : పిఠాపురం ఇందిరానగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (యూపీహెచ్ సీ)లో "వన్ హెల్త్ ఒక ఆరోగ్య దినం-2025') నవంబర్ 4న వైద్య అధికారి డా. బత్తుల జయరాం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మానవులు, జంతువులు, పర్యావరణం మధ్య ఆరోగ్య బంధాన్ని వివరిస్తూ, ఆరోగ్య చైతన్య కార్యక్రమాలు, అవగాహనా బోధనలు, మరియు ఉచిత మెడికల్ చెకప్‌లు నిర్వహించారు. సమాజ ఆరోగ్య అభివృద్ధికి 'వన్ హెల్త్ ' విధానం కీలకం అని, ప్రస్తుత పరిస్థితుల్లో ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించాలని వైద్యులు జయరాం అన్నారు. ఈ కార్యక్రమంలో యూపీహెచ్ సీ సిబ్బంది, ఆశాలు, ఏఎన్‌ఎమ్ లు, రోగులు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగి పీహెచ్‌సిని తనిఖీ చేసిన అడిషనల్ డిఎంఅండ్ హెచ్ వో



రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : రాజవొమ్మంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నకు రంపచోడవరం అడిషనల్ డి. మ్. %డ% హెచ్ వో డాక్టర్ సరిత ఆకస్మిక తనిఖీ చేయటం జరిగింది. . ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న బర్త్ వెయిటింగ్ హాల్, ఇన్ పేషెంట్స్ వార్డు, ఓపి విభాగము, మందుల తనిఖీ, ఐఎల్ ఆ ర్ తనిఖీ, ల్యాబ్ పరీక్షల తనిఖీ చేయడం జరిగింది. సిబ్బంది కి తగు సూచనలు ఇవ్వటం జరిగినది. వారి పనితీరుపై అరతీయటం జరిగినది. గర్భిణీలు మరియు శిశువుల నమోదు కొరకు రాష్ట్రీయ బాలసురక్ష కార్యక్రమం లొ భాగంగా అంగన్వాడీ పిల్లలు మరియు స్కూల్ పిల్లలకు 4డిలు కొరకు స్క్రీనింగ్ 100 శాతం జరగాలని, ఆంటీవ్యాధులు కాని వాటిపై 18 సంవత్సరంలు పైబడిన వారందరికి స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించాలని సూచించారు. అదే విధంగా మాతృ శిశు మరణాలు జరగకుండాచూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలియజేసారు. ప్రతి గర్భిణీ మరియు శిశువుల ఆరోగ్యం పట్ల సీజనల్ వ్యాధులు రాకుండా తగిన జాగ్రత్త లు తీసుకోవాలని లేని యెడల సిబ్బందిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైద్యాధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

## లస్కర్లకు రెయిన్ కోట్లు అందజేత



పిఠాపురం, మేజర్ న్యూస్ : మొంథా తుఫాన్‌ను సమర్థవంతంగా ఎదుర్కోవడంలో కీలకంగా పనిచేసిన పిబిసి పరిధిలో ఉన్న 14 మంది లస్కర్లకు రెయిన్ కోట్లను ఇరిగేషన్ కార్యాలయం నందు గోదావరి తూర్పు డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్ అందజేశారు. ఎంత వర్షం వచ్చినా ఆ వర్షంలోనే తడుస్తూ కాలువల లస్కర్లు పనిచేస్తారని, వారికి రెయిన్ కోట్లు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కోటిపల్లి డిసి విజయ గోపాల రాజు, కాజులూరు డిసి లాకాని కృష్ణ చైతన్య, సిరిపురం డిసి పేపకాయల నారాయణరావు, ఎర్రపోతవరం డిసి సుబ్రహ్మణ్యేశ్వర చౌదరి, కొమరిపాలెం డిసి వేణుగోపాల్ రెడ్డి, కాకినాడ డిసి కొప్పిరెడ్డి వీరస్వామి, రామచంద్రపురం డిసి సత్యానంద రెడ్డి, ఇరిగేషన్ డీఈ సంతోష్ కుమార్, జేఈలు పద్మజ , భవాని , ఇరిగేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి నుండి అన్నవరప్పాడు స్పటిక లింగ క్షేత్ర దర్శనం

**– భారీ స్థాయిలో భక్తులు వీఐపీలు రానున్న సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు**




**పెరవలి,మేజర్‌న్యూస్ :** అన్నవరప్పాడు గ్రామంలో 16వ నెంబరు జాతీయ రహదారి ప్రక్కన వేంచేసి ఉన్న అంబికా సమేత స్పటిక లింగ మహామహేశ్వరుని దర్శనం కార్తీక పౌర్ణమి సందర్భంగా నవంబర్ 5వ తేదీ బుధవారం నుండి ఆరు రోజులపాటు స్పర్శ దర్శనానికి ఏర్పాట్లు చేసినట్లు ఆలయ నిర్మాణకర్త బొలిశెట్టి రామకృష్ణ, మరియు ఆయన కుమారుడు ప్రసాద్ లు మేజర్ న్యూస్ కు తెలియజేశారు. కార్తీక పౌర్ణమి ఆలయ వార్షికోత్సవం మహాశివరాత్రి ఇలా ఏడాదికి మూడు పర్యాయాలు మాత్రమే స్పటిక లింగ స్పర్శ దర్శనం కలుగుతుందని మిగిలిన రోజుల్లో స్వామివారి కోనేటి లో ఉంటారని ఆయన అన్నారు కార్తీక పౌర్ణమి సందర్భంగా నేటి నుండి భక్తులకు దర్శన ఏర్పాట్లు చేసామని ఆయన అన్నారు ఈ ఆరు రోజులు పాటు భక్తులకు భార్య అన్న సమారాధన జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా అరుణాచల క్షేత్రం నుండి ప్రత్యేకంగా విచ్చేసిన వేద పురోహితులు ఆధ్వర్యంలో నవంబర్ 10వ తేదీ సోమవారం రాత్రి స్వామివారి దివ్య కళ్యాణం నేత్రపర్వంగా జరుగుతుందన్నారు భారీ స్థాయిలో జరిగే ఈ కళ్యాణ మహెూత్సవాన్ని ప్రతి ఒక్కరు చూసి తరించాలి అన్నారు. స్వామివారికి ఈ ఆరు రోజులు ప్రత్యేక పోలా అలంకరణ ఉంటుందని ఈ పూల అలంకరణ నిమిత్తం తిరుమల తిరుపతి నుండి పూల అలంకరణకు ప్రత్యేక నైపుణ్యం గల వారిని తీసుకువచ్చామని వారిచే స్వామివారికి ఆలయానికి జరిగే పూలదండలు డెకరేషన్ కన్నుల పండుగగా చేయిస్తామని ఆయన అన్నారు. ఈ స్పర్శ దర్శనం ఆరు రోజులపాటు ఉంటుంది కాబట్టి భక్తులందరూ తొందరపాటు లేకుండా సంయమనం పాటించి ఏ విధమైన తోపులాటలు జరగకుండా స్వామివారిని స్పర్శించి దర్శించి ధరించుకోవచ్చని ఆయన అన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతి



**పెరవలి, మేజర్ న్యూస్ :** పెరవలి పోలీసు స్టేషన్ పరిధిలోని కాకరపర్రు గ్రామంలో రైతు బజార్ షెడ్స్ వద్ద కానూరు నుండి నరసాపురం వెళ్ళు రోడ్డు ప్రక్కన సుమారు 50 నుండి 55 సంవత్సరాలు వయస్సు కలిగిన గుర్తుతెలియని మగ వ్యక్తి చనిపోయి పడి ఉండడమైనది. సదరు మృతదేహం పై నీలం రంగు గడులు కలిగిన పొడవు చేతులు చొక్కా మరియు సిమెంటు రంగు ఫాంటు కలదు. మృతదేహం ఎత్తు సుమారు 5.3’ అంగుళాలు వుంది సన్నగా ఉన్నాడు.

కావున సదరు వ్యక్తి ఆచూకీ తెలిసిన యెడల తెలుపవలసిందిగా పెరవలి ఎస్సై ఎం వెంకటేశ్వరావు ఒక ప్రకటనలో కోరారు.

మృతదేహమును ప్రస్తుతం తణుకు ప్రభుత్వ ఆసుపత్రి మార్చురి షెడ్‌కి తరలిం చడం జరిగిందని ఆయన అన్నారు. వివరాలు తెలిసిన వారు కాంటాక్ట్ నెంబర్: 9440796642, 7013140882 పెరవలి పోలీసు స్టేషన్‌కు తెలియజేయవలసిందిగా ఆయన కోరారు.

## గిరి ప్రదక్షిణకు రూ.30 వేలతో మజ్జిగ వితరణ



**శంఖవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అన్నవరంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో కార్తీక మాసం క్షీరాబ్ది ద్వాదశి సందర్భంగా నిండు పౌర్ణమి బుధవారం శ్రీసత్యదేవుడు, రమాదేవిల గిరిప్రదక్షిణ యాత్ర అంగరంగవైభవంగా జరుగనుంది. ప్రతీ ఏటా నిర్వహించే గిరిప్రదక్షిణ యాత్ర ఒక ఎత్తు అయితే ఈ ప్రదక్షిణ పాదయాత్రలో పాలుపంచుకునే భక్త జనుల అన్నార్తిని, దాహార్తిని తీర్చేందుకు చేసే ఏర్పాట్లు మరొక ఎత్తు. భక్తజనం ఆకలి దప్పికలను ఇటు దేవస్థానం, అటు దాతలు కూడా సాయం అందిస్తూ ఉంటారు. మరి కొందరు ఔత్సాహిక దాతలు స్వామి అమ్మ వార్లపై భక్తితో భక్తులకు నేరుగా సేవ చేయాలనే కుతూహలంతో పండ్లు, పాలు, వివిధ ఆహార పదార్థాలు, తాగునీరు, చల్లటి చల్లనూ పంపిణీ చేస్తూంటారు. ఈ కోవలోనే కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ సేవా స్ఫూర్తితో విజయవాడ డివిజనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీ సభ్యులు, శంఖవరం మండలం కొంతంగి కొత్తూరు జనసేన పార్టీ అధ్యక్షుడు గొర్లి నాగేశ్వరరావు కూడా తన వంతు ఉడతా భక్తిగా రూ. 30,000 వ్యయంతో మజ్జిగ వితరణను చేయడానికి శ్రీ స్వామి, అమ్మవార్లకు సమర్పించు కున్నారు. ఇందుకు స్వచ్ఛమైన పాలు, పెరుగుతో తయారు చేసిన మజ్జిగ పంపిణీకి ఏర్పాట్లను చేస్తున్నారు. ఉదయం 8 గంటల నుంచే గిరిప్రదక్షిణ మార్గంలో మజ్జిగను అందుబాటులో ఉంచేందుకు గొర్లి నాగేశ్వరరావు, ఆయన జనసైనికులు చురుకుగా ఏర్పాట్లు చేస్తున్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

**– ఏ.ఎస్.పి ఎన్.బి.ఎం.మురళీకృష్ణ**



**ధవళేశ్వరం, మేజర్ న్యూస్ :** సిఆర్‌ఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇండో ర్ జిమ్నాషియం ఏలూరులో జరిగిన బడే నేషనల్ కరాటి ఛాంపియన్షిప్ లో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానంలో గెలుచుకున్న చిన్నారులకు ఏ.ఎస్.పి ఎన్.బి.ఎం.మురళీకృష్ణ చేతుల మీదగా ట్రోఫీలు, సర్టిఫికెట్లు ఇచ్చి సాలువ కప్పి సన్మానం చేశారు.పోనీఎక్స్ గ్లోబల్ స్కూల్, బాల మణికంఠ, ఉషా గ్రా, లాస్లేట్ విద్యా నిలయం, శ్రీ సునంద, రూట్ స్కూళ్ల కు చెందిన శాన్విత, వేణు మాధురి, వి.సంవిత, కే.కుసుమ, కే.తేజస్విని, బి.లావణ్య, బి.ధ్రువ వర్షిని, పి.పూజ, వి.గీత, కే.లావణ్య, ఎం.ప్రహర్షిత, ఎం.లక్ష్య, జె.నవ్య శ్రీ, ఆర్.సహస్రరేఖ, సిహెచ్.పునిష, ఎన్.శ్రీ లక్ష్మీ లత, పి.సరయు, పి.లాస్య, జి.రోషిత, ఎం.శ్రీ వైష్ణవి, బి.ఏంజిల రవిక, ఎల్.దుర్గా అజయ్, ఎల్.వెంకటేష్, సిహెచ్.అనిల్, ఐ.నందకిషోర్, వై.యశవ, ఎం.అశ్విన్, సిహెచ్.సతీష్, ఎం.జోన్, డి. దేవాష్, టి.శ్రీ గణేష్, ఎం.కృతిక్, జే.శశాంక్ లు అందుకున్నారు.

ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ మాట్లాడుతూ ఇంకా ఎన్నెన్నో ఇలాంటి టోర్నమెంట్లో విజేతగా నిలబడాలని మనసారా కోరుకుంటున్నాను, చదువుతోపాటు క్రీడల్లో కూడా ఆత్మ ధైర్యంతో పాల్గొనాలని ఆయన సూచించారు. ఫిజికల్ గాను దృఢంగాను పిల్లలం దరూ ఎదగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ తో పాటు స్కూల్ డైరెక్టర్ సూర్యకుమారి, బాల మణికంఠ స్కూల్ ప్రిన్సిపాల్, కె.సూర్యనారాయణ, పీఈటి సురేష్, సీనియర్ మాస్టర్ పిల్లి అరుణ్ కుమార్, కోచ్ పి.సుధీర్ కుమార్, ఆర్.అఖిల, కే.అనుష తేజస్విని మరియు తల్లిదండ్రులు హాజరయ్యారు.

# ఏలేశ్వరంలో సత్య దీక్షలు



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ఏలేశ్వరం శ్రీ అనంతలక్ష్మి సమేత సత్యనారాయణ స్వామి వారి సన్నిధిలో సత్యదీక్ష ప్రచారకర్త నల్లమిల్లి కృష్ణబాబు ఆధ్వర్యంలో 58 మంది సత్య దీక్ష మాలధారణ చేపట్టారు. మంగళవారం సత్య స్వాములచే కళ్యాణబ్రహ్మ చక్రవర్తుల రాఘవాచార్యులు అర్చకులు సత్యనారాయణ ఆచార్యులు నరసింహమూర్తి ఆచార్యులు. సత్య స్వాములచే గణపతి పూజ సత్యనారాయణస్వామి వారిపూజ ,అభిషేకం చేసి భక్తులకు మాలధారణ గావించారు. సత్య దీక్ష ప్రచారక్ కృష్ణబాబు మాట్లాడుతూ ఈ దీక్ష కార్తీక మాసంలో బ్రహ్మ విష్ణు మహేశ్వరులు ముగ్గురు దేవుళ్ళకి చేసిన పూజాఫలం బతుకుతుందన్నారు. బుధవారం గిరి ప్రదక్షణ పాల్గొనాలని ఉదయం 8 గంటలకి స్వామివారి పల్లకిలో మధ్యాహ్నం 2 గంటలకి నుండి ప్రచార రథం ద్వారా గిరి ప్రదక్షిణ జరుగుతుందని సత్య స్వాములకు భక్తులకు కృష్ణబాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్యస్వామి పొట్టసత్యనారాయణ మీసాల రాజారత్నం ఏలూరు సత్యనారాయణ పలివెల శీను దుర్గాప్రసాద్ సత్యస్వాములు సత్య మాతలో పాల్గొన్నారు.

## రాజవొమ్మంగి శివాలయం గిరి ప్రదక్షణ జయప్రదం చేయండి

**– సర్పంచ్ రమణి**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** కార్తీక పౌర్ణమి, పర్వదినాన్ని పురస్కరించుకొని రాజవొమ్మంగి శివాలయం చుట్టూ తలపెట్టిన గిరి ప్రదర్శనయావన్మంది భక్తులు, మండల ప్రజలు జయప్రదం చేయాలని గ్రామ సర్పంచ్ గొల్లపూడి రమణి, మండల టీడీపీ అధ్యక్షులు, ఏపిఐఐసి డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు విజ్ఞప్తి చేశారు. బుధవారంసాయంత్రం 4గంటల నుంచి తొలిసారిగా తలపెట్టిన గిరిప్రదక్షణ చేయడం వల్ల మహా దేవున్ని కరుణ కటాక్షలు వుంటాయన్నారు.కావున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని మన ఈ తొలి ప్రయత్నాన్ని జయప్రదం చేయాలని వారుకోరారు.గిరి ప్రదక్షిణ అనంతరం కొండ మీద కార్తీక పౌర్ణమి దీపాలు...జ్వాల తోరణం మహెూత్సవం ఉంటుందన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

**–పేదలకు వైద్య విద్యను దూరం చేసే కుట్ర –వైసీపీ ఆరోపణ**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన రాజవొమ్మంగిలో మంగళవారం ప్రభుత్వమెడికల్ కాలేజీలు ప్రయివేటికరణకు వ్యతిరేకంగా రాజవొమ్మంగి గాంధీ బొమ్మ సెంటర్‌లో కోటిసంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. వైయస్సార్ సీపీ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు కోటి సంతకాల సేకరణ మరియు రచ్చబండ కార్యక్రమం ఎమ్మెల్సీ అనంత బాబు, మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ఆదేశాలతో స్థానిక వైసీపీ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి రామకృష్ణ ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ సప్ప సత్య చంద్రా రాణి,వైయస్సార్సీపి జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేశ్వర్ రాజు,మండల యువజన అధ్యక్షులు నాగులపల్లి కుసరాజ్ నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు ఆద్య రమేష్ కో ఆప్షన్ సభ్యులు ఆడప కామేష్, రాష్ట్ర యువజన విభాగ జనరల్ సెక్రెటరీ కొంగర మురళీకృష్ణ, కనిగిరి దుర్గాప్రసాద్ కనిగిరి వీరబాబు,అవగడ్డ సత్తిబాబు, వెన్న నూకరాజు పాల్గొన్నారు.